## హాస్టళ్లలో నాసిరకం భోజనం!

వెంకటగిరి హాస్టళ్లలో చదువుకొంటున్న పిల్లలకు పరమ నాసిరకం భోజనం పెడుతున్నారు. దీన్ని తిని పిల్లలు లేనిపోని కొత్త వ్యాధులను తెచ్చుకోవాల్సి వస్తుందని తల్లితండ్రులు వాపోతున్నారు. 1998వ సంవత్సరంలో ప్రభుత్వం నిర్ణయించిన మెను ప్రకారమే హాస్టళ్లలోని పిల్లలకు నేటికీ భోజనం

### విద్యార్థులకు లేనిపోని రోగాలు

పెడుతున్నారు. పెరిగిన రేట్లతో మెనులో పేర్కొన్న ఏ కూరతోనూ భోజనం పెట్టడం లేదు. మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు చదివే విద్యార్థులకు రోజుకు తొమ్మిది రూపాయలు, ఎనిమిది నుంచి పదవ తరగతి వరకు చదివే పిల్లలకు 11 రూపాయలను ప్రభుత్వం కేటాయిస్తుంది. దీంతో పచ్చడి, రసంతోనే రోజూ అర్ధాకలితో హాస్టల్ పిల్లలు అలమటించాల్సి వస్తున్నది.

తొరవ 14వ పేజీలో




స్కూళ్లలో మధ్యాహ్న భోజన తయారీ కాంట్రాక్ట్‌ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ నెల్లూరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సిఐటియు కార్యకర్తలు.

## పైసలిస్తేనే వైద్యం!

పేదల ముంగిటకు కార్పొరేట్ వైద్యమొచ్చిందని ఒకవైపు పాలకులు డప్పు వాయిస్తున్న ఈ రోజుల్లో సూళ్లూరుపేట ప్రభుత్వ వైద్యశాలలో కనీసం సెలైన్ పెట్టాలన్నా సిబ్బంది చేయి తడపక తప్పని పరిస్థితులు నెలకొని వున్నాయి. ఇటీవల సాయినగర్ గిరిజనకాలనీకి చెందిన కొందరికి

### సూళ్లూరుపేట గవర్నమెంట్ హాస్పిటల్ స్పెషాలిటీ

అతిసార వ్యాధిసోకి పెద్దాసుపత్రికి వస్తే సెలైన్ పెట్టను డాక్టర్లు, సిబ్బంది డబ్బులడిగారు. వ్యాధి తగ్గేంతవరకు ఆస్పత్రిలో వుండాలంటే మరికొంత మామూలు ఇవ్వక తప్పదన్నారట. ఆరోగ్యశ్రీ కార్డులు తీసుకొని నెల్లూరులోని పెద్ద హాస్పిటళ్లకు వెళ్లినా ముందు డబ్బులు కట్టమంటున్నారని గిరిజనులు వాపోతున్నారు. గిరిజన కాలనీలకు నీరు సరఫరా చేసే ట్యాంకులను శుభ్ర

తొరవ 14వ పేజీలో

# కనిగిరి రిజర్వాయర్‌లో చేపలు పట్టాల్సింది గిరిజనులే!

కనిగిరి రిజర్వాయర్‌లో చేపలు పట్టుకొనే హక్కు గిరిజనులకే వుందని హైకోర్టు స్పష్టం చేసింది. వాస్తవానికి ఈ రిజర్వాయర్‌లో గిరిజన మత్స్యకార సొసైటీని ఏర్పాటుచేసుకొని గిరిజనులే చేపలు పట్టుకొనేవారు. లక్షల్లో ఆదాయం వుండడంతో ఈ రిజర్వాయర్‌పై అధికార పార్టీ నేత కన్ను పడింది. మత్స్యకారుల మధ్య విభేదాలు సృష్టించి, మత్స్యశాఖ అధికారులను లంచాలతో లోబరచుకొని ఈ రిజర్వాయర్‌లో చేపలు పట్టుకొనే హక్కు చేజిక్కించుకొన్నాడు. ఈ వ్యవహారంలో గిరిజనుల వాదనలు ఏ వున్నతాధికారీ వినలేదు. దీంతో మరో గత్యంతరం లేక బతుకు తెరువు కోల్పోయిన గిరిజనులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు న్యాయమూర్తి ఈ కేసును లోతుగా పరి

### హైకోర్టు స్పష్టీకరణ

శీలించాక గిరిజనులకు చేపలు పట్టుకొనే హక్కు వున్న రిజర్వాయర్‌ను గిరిజనేతరులకు కలెక్టర్ ఏవిధంగా అప్పగిస్తారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జిఓ ఎంఎస్ నెం.776 ప్రకారం కనిగిరి రిజర్వాయర్‌లో చేపలు పట్టుకొనే హక్కు గిరిజనులదేనని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో అతిగా వ్యవహరించిన మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్‌లను సైతం హైకోర్టు మందలించింది. ఈ తీర్పుతోనైనా జిల్లా అధికారుల పనితీరులో మార్పు, బాధితులకు మేలు జరుగుతుందనాలి.



నెల్లూరు పెద్దాస్పత్రిలో మధుమేహవ్యాధి నియంత్రణ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి. ప్రక్కన డాక్టర్ చెన్నయ్య, డాక్టర్ సుధాకర్.

## సివి వెళ్లడం వల్ల నష్టం లేదు!

సర్వేపల్లి మాజీ శాసనసభ్యుడు

తొరవ 14వ పేజీలో



చదువుకోవాల్సిన వయస్సులో మార్గాంతరం లేక పొట్టకూటి కోసం నెల్లూరు వీధుల్లో చెత్త ఏరుకొంటున్న బాలుడు.

## మద్దూరుపాడు భూములమ్మేశారు!

కావలి రూరల్ మండలం మద్దూరుపాడు గ్రామంలో కోట్లాది రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములపై రియల్టర్ల కన్నుపడింది. సర్వే నెంబర్ 8,6/2లలోని 5.79 ఎకరాల భూమిని ఆక్రమించిన రియల్టర్లు ఒక పథకం ప్రకారం అమ్మేసినా రెవిన్యూ అధికారులు చూస్తూ ఊరుకొన్నారంటే వీరెంత బాగా పనిచేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ సర్వే నెంబర్లలో 3 ఎకరాల 15 సెంట్ల పౌరోహిత మాన్యం, 2 ఎకరాల 64 సెంట్లు గుంట పోరంబోకు వుంది. అధికారపార్టీ అండదండలున్న ఈ రియల్టర్లు మండలంలోని పలు ప్రభుత్వ భూముల వివరాలు

### కుంభకర్ణ నిద్రలో రెవిన్యూ శాఖ

తెలుసుకొని తప్పుడు రిజిస్ట్రేషన్‌తో స్వంతం చేసుకొంటున్నారు. జాతీయ రహదారి విస్తరణతో ప్రక్కనున్న భూములకు విలువ పెరిగి పోతుంది. ఇంటి నివేశన పట్టాగా తొమ్మిది అంకణాల స్థలం కోరితే పేదలను పోలీసులతో కొట్టించే రెవిన్యూ ప్రభువుల కళ్లకు ఇంత పెద్ద భూఆక్రమణలు కనపడక పోవడం కావరం గాక మరేమిటి?

## విందూరు వాగులో ఇసుక దోపిడీ!

గూడూరు రూరల్ మండలం విందూరు వాగులో అనుమతి లేకుండా ఇసుక లోడేస్తున్నారు. చెన్నై నుంచి రాత్రి పది గంటల ప్రాంతంలో వస్తున్న ప్రత్యేక టిప్పర్లు వేకువజాము వరకు ఇసుకను లోడేస్తున్నాయి. రోడ్డు ప్రక్కనే ఇసుక లోడెయ్యడంతో చెప్టా వద్ద పెద్ద పెద్ద గుంటలు దర్శనమిస్తున్నాయి. ఈ గుంటల వల్ల రాబోయే వర్షాకాలంలో ఎటువంటి ప్రమాదాలు ఎదుర్కోవాల్సి వస్తుందోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ గృహాల కోసం కాసింత ఇసుక తోలుకొంటామని కోరితే వీలు కాదన్న పంచాయితీ, భూగర్భ గనుల శాఖాధి

### సహకరిస్తున్న భూగర్భ గనుల శాఖ

కారులకు అర్ధరాత్రి ఇసుక స్మగ్లింగ్ కనపడడం లేదా అన్నది గ్రామస్తుల ప్రశ్న. పెద్ద మొత్తంలో ఇసుక స్మగ్లర్లు ఇస్తున్న లంచాలు వీరిని, వారికి సహకరించేలా చేస్తున్నట్లున్నాయి.



నెల్లూరు ఆర్టీసి బస్టాండులో రాయితీ పాస్‌ల కోసం బారులు తీరిన విద్యార్థినీ, విద్యార్థులు.

## కొత్త ఆర్టీసి బస్సులు వస్తాయి!

ఈ యేడాది చివరికల్లా నెల్లూరు

తొరవ 14వ పేజీలో

# వాల్టా చట్టం ఉల్టా!

## చోద్యం చూస్తున్న అధికారులు



భూగర్భ జలశాఖ కార్యాలయం.

భూమిని పరిరక్షించి, భూగర్భ జలాన్ని పెంపొందించడానికీ, వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి చేసిన నీరు, భూమి, చెట్టు చట్టం (వాల్టా) అమలులో తీవ్రంగా విఫలమవుతుంది. నిబంధనలన్నీ పక్కాగా వున్నా ఒక్కటి కూడా అమలు కావడం లేదు. థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కోసం చెట్ల నరికివేత తప్పడం లేదు. జిల్లా నుంచి థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి రోజుకు 500 టన్నుల కర్ర సరఫరా చేస్తున్నట్లు అంచనా. కళ్లముందే పెద్ద సంఖ్యలో చెట్లను నరికేస్తున్నా అడిగేవారు లేకుండా పోయారు. బోరు బావుల సంగతి చెప్పనే అక్కరలేదు. విచ్చలవిడిగా వేస్తున్న బోర్లు రైతుల కష్టాలకు కారణమవుతున్నాయి. ఎక్కడ నీరు పడుతుందో, నేల స్వభావం ఏమిటో తదితర పరీక్షలు చేయకుండానే బోర్లు వేస్తుండడంతో అవి విఫలమై భూగర్భ జలాల స్థాయి పడిపోతుంది. నెల్లూరు నగరంలో మెజార్టీ ప్రాంతాల్లో 200 అడుగుల వరకు భూగర్భజలాలు అడుగంటాయని ఒక అంచనా. రొయ్యలు, చేపలగుంటల మూలంగా కలుషితమవుతున్న జలాలు పంట కాల్వల ద్వారా చెరువుల్లో కలిసి పోతున్నాయి. దీనివల్ల మంచినీటి వనరులు దెబ్బతిని పోతున్నాయి. రొయ్యల పెంపకం మొదలయ్యాక జిల్లాలో సముద్రం నుంచి 15 కిలోమీటర్ల మేర భూగర్భ జలాలు ఉప్పునీటిగా మారిపోయాయి. గ్రామాల్లో వాల్టా చట్టాన్ని గ్రామపంచాయితీలు గట్టిగా అమలు చేయవచ్చు. మునిసిపాలిటీ, కార్పొరేషన్‌లలోనూ దీన్ని పట్టించుకొనేవారు లేకపోవడంతో వాల్టా చట్టం ఉల్టా అయ్యిందనవచ్చు.




నెల్లూరు మూలపేటలోని ఇఎస్ఆర్ఎం హైస్కూల్‌లో దుస్థితిలో తరగతి గదులు.

# కార్పొరేషన్ బడుల్లో సమస్యల తిష్ట!

మునిసిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా ఎదిగినా నెల్లూరు నగరంలోని కార్పొరేషన్ యాజమాన్యాన నడిచే పాఠశాలల్లో పరిస్థితులు నానాటికీ తీసికట్టు నాగం భట్టు అనే తీరులో వున్నాయి. కార్పొరేషన్ బడుల్లో 164 తరగతి గదులుంటే వీటిలో 47 గదులు ఎందుకూ పనికిరావు. మరో 24 గదులకు పైకప్పు పెచ్చులూడి పోతుంది. 40 పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం లేదు. 20 పాఠశాలల్లో తాగునీటి వసతి లేదు. మధ్యాహ్నం భోజనం వండేందుకు 15 పాఠశాలల్లో వంట గదులు లేవు. కార్పొరేషన్ నేతృత్వంలో నడిచే 12 హైస్కూళ్లలో ఆరు వేలమంది విద్యార్థులు చదువుకొంటున్నారంటే ఆశ్చర్యం కల్గక మానదు. ట్రైలర్సుకాలనీ, సుందరయ్యకాలనీ, ఎసినగర్, గాంధీ గిరిజన కాలనీ, జాకీర్‌హుస్సేన్‌నగర్, కొండాయపాళెం, ఫత్తేఖాన్‌పేట, రంగనాయకులపేట పాఠశాలల్లో విద్యార్థులకు సమస్యలు స్వాగతం చెబుతున్నాయి. గొల్ల వీధిలోని పాఠశాల, పిఎస్ఎమ్ఆర్ పాఠశాల ఆక్రమణకు గురయ్యాయి. వర్షమొస్తే పలు పాఠశాలలు ఉరుస్తున్నందున సెలవు ప్రకటించక తప్పడం లేదు. పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వెన్నాడుతుంది. ఉపాధ్యాయులకు నెల జీతాలు సరిలేవు. వీరి పెన్షన్ల చెల్లింపులు సరిలేవు. ఎల్ఐసి తాలుకు పద్దులోని మొత్తాలు స్వాహా అయ్యాయి. కానీ ఈ వ్యవహారాలన్నీ సరిచేసే ఓపిక పాలకవర్గం, అధికారులకు లేకపోవడం వల్ల కార్పొరేషన్ బడుల్లో వానాకాలపు చదువులు సాగుతున్నాయి.

### పట్టించుకోరా?



నెల్లూరు రైల్వే స్టేషన్ పరిసరాలలో ఇంక్ రిమూవర్‌ను పీలుస్తున్న బాలలు.

# మత్తుకు ఇంక్ రిమూవర్

ఇంక్ రిమూవర్ అందరికీ తెలిసిన పదార్థమే. దీని శాస్త్రీయ నామం సిరామిక్ హెరైన్. వాస్తవానికి ఇది విషరసాయనం. కానీ దీన్ని మత్తుకోసం వాడుతూ, దీనికి బానిసలైన పిల్లలు వందలాది మంది నెల్లూరు నగరంలో కనిపిస్తున్నారు. వీరిని ఈ వ్యసనం నుంచి బయట పడవేసేవారు లేకుండా పోవడంతో ఎన్నో పసి మొగ్గలు పసివాడే ప్రమాదం దాపురించింది. నెల్లూరు రైల్వేస్టేషన్, ఆత్మకూరు, ఆర్టీసి బస్టాండ్లు, ఇరుగాళమ్మగుడి ప్రాంతాలలో భిక్షాటన చేసి బ్రతికే పది నుంచి పదిహేను ఏళ్లలోపు పిల్లలు ఒకరిని చూసి మరొకరు ఈ ఇంక్ రిమూవర్ పీల్చే అలవాటు చేసుకున్నారు. యాచక వృత్తి ద్వారా సంపాదించే మొత్తంలో 22 రూపాయలను దీన్ని కొనేందుకు వినియోగిస్తున్నారు. ప్రతి ఫ్యాన్సీషాపులో దొరికే ఈ పదార్థాన్ని కర్చీఫ్‌లో కుమ్మరించుకొని ముక్కుతో గట్టిగా వాసన పీలుస్తున్నారు. దీని తాలుకు మత్తు నషాళానికి అంటుతుండడంతో ఆ లోకంలో విహరిస్తున్నారు. వీరిని చూసి బడులు ఎగ్గొట్టి రైల్వేస్టేషన్ ప్రాంతాలకు వెళ్లి పిల్లలు ఈ అలవాటు చేసుకొంటున్నారు. దీన్ని పీలిస్తే ఆకలి ఉండదని అలవాటు చేసుకొన్న పిల్లలు 'జమీన్ రైతు' విలేకరికి చెప్పారు. పసి మొగ్గల జీవితాలు ఇంక్ రిమూవర్‌తో వాడిపోకుండా ఏదైనా స్వచ్ఛంద సంస్థ ఓ కార్యాచరణ చేపట్టాలి. జిల్లా వున్నతాధికారులు వీరికి మద్దతుగా నిలవాలి.

### పసివాడుతున్న పసిమొగ్గలు




డిఇఓ ఆఫీసులో పేర్చి పెట్టిన కంప్యూటర్లు.

# ఆధునిక విద్య మిథ్యేనా?

విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా ఆధునిక పద్ధతులలో విద్యాబోధన చేయాలనే వుద్దేశ్యంతో టివీలు, డివీడీలు, సిడీలు, క్రీడాసామాగ్రి, పుస్తకాలు, ప్రయోగశాలల కోసం ప్రభుత్వం నిధులు కేటాయించింది. జిల్లాలోని 318 పాఠశాలలకు 21.90 కోట్ల రూపాయలు విడుదల చేశారు. కానీ ఏ పాఠశాలలోనూ ఇచ్చిన వస్తువులను సద్వినియోగం చేసుకోలేదు. ఇష్టానుసారంగా వినియోగించి నాశనమయ్యేలా చేశారు. గతంలో ఆపరేషన్ బ్లాక్ బోర్డుల పథకం పంపిణీ చేసిన టివీలు, టేప్ రికార్డర్లు, బోధన పరికరాలను జాగ్రత్తగా దాచిపెట్టిన పాఠశాలలు సైతం వున్నాయి. కొన్ని పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం లేకపోవడం, మరికొన్నింటిలో విద్యుత్ బిల్లులు చెల్లించక పోవడంతో సరఫరా ఆపేసిన సాదృశ్యాలున్నాయి. జిల్లాలో 42 హైస్కూళ్లకు విద్యుత్ సౌకర్యం లేదు. పాఠశాలలకు ఇచ్చే విద్యుత్ సర్వీసులను

### 21కోట్లు బూడిదపాలు!

కేటగిరి 7గా పరిగణించడంతో బిల్లులు అదరగొట్టేస్తున్నాయని కొందరు ప్రధానోపాధ్యాయులు వాపోతున్నారు. ఇప్పటికైనా డిఇఓ జిలాని బాషా వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేయించి వివిధ పథకాల ద్వారా పాఠశాలలకు ఇచ్చిన పరికరాలన్నీ పనిచేసేలా చేస్తే బాగుంటుంది. లేకుంటే ఆధునిక విద్య ప్రభుత్వ పాఠశాలల్లో మిథ్యే అవుతుంది.

## ప్రజలతో కలిసి పనిచెయ్యండి!

ప్రజలతో కలసి పనిచేసి వారి సాధక బాధకాలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మోహన్ రావు చెప్పారు. 12వ తేదీ నెల్లూరు సిపిఎం పార్టీ కార్యాలయంలో ప్రారంభమైన రాజకీయ శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడుతూ పాత రోజుల్లో నీతిబద్ధంగా రాజకీయాలు నడిచేవి.

తొరువ 14వ పేజీలో

Registered : RN 1156 / 57 No. PLG / NL / 9 - 8 / 06


### ముఖ్యమంత్రికి కుదిరిన నమ్మకం...

# కాపుల చూపంతా చిరు వైపే!

రహదారులన్నీ రోమ్ నగరానికి దారి తీస్తున్నాయని ఇంగ్లీషు సామెత. కాపు రాజకీయవాదులంతా చిరంజీవి ఇంటివైపు పరుగులు తీలుతున్నారన్నది రాష్ట్ర రాజకీయ వాస్తవం. చిరంజీవి రాజకీయాలలోకి వస్తాడన్నప్పటి నుంచి కాపు కుల నేతలందరిలో కదలిక వుంది. అయితే ఆయన తిరుపతి సభ తర్వాత ఒకటిన్నర నెలపాటు మౌనంగా కాలం గడపడం, ముందుగా అందులో చేరిన వారికి సరైన ఆదరణ, ప్రాధాన్యత లభించడం లేదన్న వార్తలు రావడం వంటి కారణాల వల్ల అందరూ వేచి చూసే ధోరణి అవలంభించారు. కాంగ్రెస్ కాపు ఎమ్మెల్యేలలో చాలా మందికి ముఖ్యమంత్రితో సన్నిహిత సంబంధాలున్నాయి. వంగవీటి మోహన్ రంగా కాలం నుంచి కోస్తా జిల్లాల కాపులకు వైఎస్‌తో మమేకత ఎక్కువ. సామినేని ఉదయభాను, బి.వేదవ్యాస్, సత్యనారాయణ, వట్టి వసంత కుమార్ వంటివారు ముఖ్యమంత్రి ఆంతరంగికులుగా పేరుపడ్డారు. ఆ సాన్నిహిత్యం వల్ల వారు పార్టీ మారే ఆలోచన చేయరన్న ధీమాతో వుండినాడు ముఖ్యమంత్రి. అయితే చిరంజీవి ఉత్తరాంధ్ర పర్యటన తర్వాత పరిస్థితి మారిపోయింది. ఆ జన ప్రవాహాన్ని, స్పందనను చూసిన కాపు ఎమ్మెల్యేలలో ఆశలు మోసులెత్తడం మొదలు పెట్టాయి. వారి ఆలోచనా తీరు మారిపోయింది. చిరు పడవ ఎక్కితేనే రేపటి ఎన్నికలలో గెలుపు తీరం చేరగలమని, కాంగ్రెస్‌ను నమ్ముకొంటే నట్టేట మునగడం ఖాయమని భావిస్తున్నారు. దాదాపు 15 మంది ఎమ్మెల్యేలలో ఈ వైఖరి కన్పిస్తున్నట్లు అంచనా. మంత్రులుగా వున్న బొత్స సత్యనారాయణ, మండలి బుద్ధ



ప్రసాద్ వంటి వారు తప్ప ఎమ్మెల్యేలందరూ ఎన్నికల నాటికి తెప్ప తగలేసి పోవడం ఖాయమన్న నిశ్చయానికి ముఖ్యమంత్రి కూడా వచ్చేశారు. వారికి నచ్చ చెప్పడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాలు కూడా సత్ఫలితాలు ఇవ్వడం లేదు. వేదవ్యాస్ కాంగ్రెస్ గడప దాటనున్నాడని చెవిన పడడంతో, ఒకమాట చెప్పి చూద్దామని పిలిచాడు ముఖ్యమంత్రి. అయితే వేదవ్యాస రెండు రోజుల పాటు ముఖ్యమంత్రి టెలిఫోన్ కాల్స్‌కు బదులివ్వలేదు. దానితో కాపు ఎమ్మెల్యేల మీద అన్ని ఆశలూ వదులుకొనక తప్పడం లేదు.

ఎమ్మెల్యేలతో పాటు కాపు కులం ఓట్లు కూడా ఇక తమకు దక్కవన్న నిజాన్ని కాంగ్రెస్ నేతలు అంగీకరిస్తున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు పశ్చిమ గోదావరులు, కృష్ణ, గుంటూరు జిల్లాలలో కాపు కుల ప్రభావం ఎక్కువ. ఒంగోలు, నెల్లూరు, తిరుపతి వంటి పట్టణాలలో కూడా కాపు కులస్తులు గెలుపు ఓటములను ప్రభావితం చేయగల్గిన స్థాయిలో వున్నారు. కోస్తా, రాయలసీమ జిల్లాలలో కనీసం 50 స్థానాలు కాపు ప్రభావానికి లోనౌతాయని అంచనా. అన్ని నియోజకవర్గాలలో పార్టీకి దెబ్బ తగిలితే ఎట్లా అన్న దిగులు ఆవహిస్తున్నది కాంగ్రెస్‌వాదులను. ఈ సమస్యను ఎదుర్కోవడంపై ముఖ్యమంత్రి, ఆయన సలహాదారు కెవిపి రామచంద్రరావు ప్రత్యేక దృష్టి పెట్టి పని చేస్తున్నారు. వాటిలో కొద్ది శాతమైనా నిలుపుకోవడానికి మార్గాన్వేషణ చేస్తున్నారు.



నెల్లూరు బాలాజీనగర్ వాస్తవ్యులు సూరం కోటేశ్వరరావు కుమార్తె వెంకట సుశీలా భ్రమరాంబిక, శశికుమార్‌ల వివాహం అక్టోబర్ 9తేది మహేశ్వరి కళ్యాణ మండపంలో జరిగింది.

## ఇరుక్కున్న బాబు

మొదటి పేజీ తరువాయి

ఆయన లేదు. అట్లని వారికి పార్టీని వదలి పెట్టాలన్న ఆలోచన ఏ కోశానా లేదు. బాలకృష్ణతో ఆయనకు పెద్దగా ఇబ్బంది రాకపోవచ్చు. ఆయన కుమార్తె ఈయనకు కోడలు కాబట్టి, రెండవ తరం బంధుత్వ బంధంతో అయినా బాలకృష్ణ చివరకు చంద్రబాబు మాటకే జై కొట్ట వచ్చు. కానీ హరికృష్ణ, తారకరత్న, జూనియర్ ఎన్టీఆర్‌లకు ఆ మొగమాటాలు లేవు. ఇంతకాలం రాత్రింపగళ్లు కష్టపడి పార్టీని ఒక సువ్యవస్థీకృత రాజకీయసంస్థగా తీర్చి దిద్దిన చంద్రబాబు కంటే, తమ సినీ గ్లామర్ ఎక్కువ అన్న అహంభావం వారిలో తొటికిసలాడుతున్నది. తమను చూడడానికి ఎగబడే వారితోనే ఓట్ల పెట్టెలు నిండిపోతాయన్న భ్రమలో మునిగి తేలుతున్నారు వారు. వారిని కాదంటే లేనిపోని చికాకు, అట్లని వారికి స్వేచ్ఛ ఇస్తే పేనుకు పెత్తనం ఇచ్చినట్లవుతుందన్న భయం. కుడితిలో పడిన ఎలుకలాగా వుంది చంద్రబాబు పరిస్థితి. ఎరక్కపోయి ఇరుక్కున్నానని వాపోతున్నాడాయన.




స్వర్గీయ శ్రీ వేమారెడ్డి శ్రీనివాసుల రెడ్డి

(సీనియర్ కాంగ్రెస్ నాయకులు)

జననం : 10-04-1925 మరణం : 09-10-2008

విద్యానగర్, కోటమండలం, నెల్లూరు జిల్లా.

## ఉత్తరక్రియలు

మంచికి మారు పేరుగా మా అందరికీ
ప్రేమాను రాగాలు పంచి మార్గదర్శకులుగా నిలిచి
మా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మా తండ్రి గారు

**కీ॥ శే॥ వేమారెడ్డి శ్రీనివాసుల రెడ్డి గారు**

(సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కృషిపండిట్ అవార్డు గ్రహీత, మాజీ అధ్యక్షులు, వాకాడు సహకార సంఘం)

స్వస్తిశ్రీ సర్వధారినామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ దశమి గురువారం ఉదయం 5-00 గంటలకు స్వర్గస్థులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ... శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

ఉత్తరక్రియలు

22-10-2008 బుధవారం రాత్రి 9-00 గంటలకు నిలుపు
23-10-2008 గురువారం బ్రాహ్మణ బియ్యాలు
కోట మండలం విద్యానగర్‌లోని మాస్వగృహము (బంగ్లా)లో జరుగును.
కావున తెలియజేయడమైనది.

**కుమారులు**
వేమారెడ్డి మురళీమోహన్‌రెడ్డి
వేమారెడ్డి నారాయణరెడ్డి

**కోడళ్ళు**
వేమారెడ్డి సురేఖ
వేమారెడ్డి అరుణ

**మనుమలు**
వేమారెడ్డి ఉపేంద్రరెడ్డి
వేమారెడ్డి షనీల్ రెడ్డి
వేమారెడ్డి యశ్వంత్ రెడ్డి

**మేనల్లుళ్లు**
డాక్టర్ నేదురుమల్లి పద్మనాభరెడ్డి AICC Member - ఇందిరమ్మ
శ్రీ నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి MP (EX CM) - నేదురుమల్లి రాజ్యలక్ష్మి (రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి)
శ్రీ నేదురుమల్లి హిమకుమార్‌రెడ్డి - సుజిన
ధార్మిక మండలి సభ్యులు టి.టి.డి.


Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.